నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12




సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ నామా అరుణాప్రవీణ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# ఈ ఎన్నికలతో కాంగ్రెస్ కథ ముగిసినట్టే..

## బీజేపీ, ఇతర పార్టీల అడ్రస్ గల్లంతు ఖాయం

## బీఆర్ఎస్‌కు ఓటేసిన తర్వాతే అందరి తలరాతలు మారినయి

12లో..

'సకల రంగాలను అభివృద్ధి చేయడంతోపాటు సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన బీఆర్ఎస్ వెంటే ప్రజలు ఉన్నారని, ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ కథ ముగిసినట్టే. బీజేపీ, ఇతర పార్టీల అడ్రస్ గల్లంతు అవడం ఖాయం' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో శుక్రవారం నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 43వ వార్డు కౌన్సిలర్ నామా అరుణాప్రవీణ్‌తోపాటు వారి అనుచరులు మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మార్పును ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు లేవని, నెరవేర్చలేని హామీలతో వస్తున్న విపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

– సూర్యాపేట టౌన్, నవంబర్ 24

- విపక్షాలవి నెరవేర్చలేని హామీలు
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.. వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి
- మరోమారు గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకుందాం
- మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- నాయీ బ్రాహ్మణులతో ఆత్మీయ సమ్మేళనం
- కాంగ్రెస్, బీజేపీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు
- గులాబీ కండువా కప్పుకొన్న కాంగ్రెస్ కౌన్సిలర్ నామా అరుణాప్రవీణ్



అర్వపల్లి మండలం పర్సాయిపల్లిలో ప్రజలకు నమస్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

8లో..

# రైతు జీవితాలను ఆగం చేసే కాలనాగు కాంగ్రెస్ పార్టీ

- ఆ పార్టీకి ఓటేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు
- కాళేశ్వరం జలాలతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- సీఎం కేసీఆర్ సారథ్యంలోనే పచ్చని పంటలు.. అన్ని వర్గాల సంక్షేమం
- మీ సేవకుడిగా పని చేస్తున్నా.. మరోమారు ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

# తుస్సుమన్న కాంగ్రెస్

## రేవంత్ సభల్లో ఖాళీ కుర్చీలు

- ఉమ్మడి జిల్లా పరిధిలో మూడు చోట్ల జనం లేక వెలవెల
- ఐదారుగంటల ఆలస్యంగా రాక
- వచ్చామా... వెళ్లామా అన్నట్లుగా వెనుదిరిగిన జనం
- సభల పేరుతో పంతం నెగ్గించుకున్న రేవంత్‌రెడ్డి
- సీనియర్లకు ఇష్టం లేకున్నా నల్లగొండలో పర్యటన

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాల్గొన్న ఎన్నికల ప్రచార సభల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఆయన ప్రసంగించే సమయానికి సభలకు వచ్చిన మెజార్టీ ప్రజలు తిరిగి ఇండ్లకు చేరకున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానికులు ఇలా కొద్ది మందితోనే రేవంత్‌రెడ్డి సభలు కొనసాగాయి. రేవంత్ ప్రసంగించే సమయంలో నకిరేకల్, తిరుమలగిరి, యాదగిరి గుట్ట సభా ప్రాంగణాల్లో దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీల ఫొటోలు, వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో కాంగ్రెస్ అభ్యర్థులకు కొత్త టెన్షన్ పట్టుకుంది. రేవంత్‌రెడ్డి మీటింగ్ పెట్టి నెగెటివ్ ప్రచారానికి ఆస్కారం ఇచ్చినట్లైందన్న చర్చ ఆ పార్టీలో మొదలైంది. ఇప్పటికే ఈ నెల 22న నల్లగొండలో ఖాళీ కుర్చీలతో జరిగిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీటింగ్‌తో నెగెటివ్ టాక్ నడుస్తుండగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీటింగ్‌లు దానికి తోడయ్యాయన్న ఆందోళన ఆ పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నది. ఇదిలా ఉంటే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వంటి నేతలకు రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన ఇష్టం లేదని సమాచారం. కానీ నల్లగొండలో సభల పేరుతో అడుగుపెట్టి వాళ్లపై పైచేయి సాధించానని చాటుకోవడం కోసమే రేవంత్‌రెడ్డి పట్టుబట్టి జిల్లా పర్యటనకు వచ్చినట్లు మరో చర్చ కూడా కాంగ్రెస్ పార్టీలో నడుస్తున్నది. అందుకే ఐదారు గంటలు ఆలస్యమైనా సరే రేవంత్‌రెడ్డి సభలకు హాజరవడం గమనార్హం.

– నల్లగొండ ప్రతినిధి, నవంబర్24(నమస్తే తెలంగాణ)



తిరుమలగిరిలో జరిగిన కాంగ్రెస్ సభలో జనం లేక ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

10లో..

# అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కు అండగా నిలువాలి



మేళ్లచెర్వు మండలం రేవూరులో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారానికి పెద్ద ఎత్తున హాజరైన జనం, మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

- ఎవరికి ఓటేస్తే ప్రయోజనం ఉంటుందో ఆలోచించాలి
- కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదు
- మేళ్లచెర్వు మండలంలో బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం

2లో..